


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 8 జూన్ 2025 పేజీలు 8


## బీసీ బిడ్డల పరిశ్రమలను అడ్డుకుంటే

# అంతు చూస్తాం

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య హెచ్చరిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడాన్ని ఓర్వలేని అగ్రకులాలు అమాయక ప్రజలను రెచ్చగొడుతూ బీసీల ఆర్థిక అభివృా ఎద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృాఎష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి దుశ్చర్యలను బీసీ నేతగా తాను సహించని హెచ్చరించారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో శనివారం సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నీ రెడీ భూపేష్ సాగర్ ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్ కృాఎష్ణయ్య మాట్లాడారు. గద్వాల్ జిల్లాలో ఇథనాల్ పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతలు రైతుల ముసుగులో అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. వేల మందికి ఉద్యోగాలు, భూమి రేట్లు పెరిగి ఆర్థిక స్వావలంబన జరిగే విధానాలపై బీఆర్ఎస్ లోని అగ్రకులాలు ఉద్దేశపూర్వకంగా చేసిన ఆందోళనగా తమ భావిస్తున్నామని అన్నారు. అగ్రకులాల నాయకులు కెమికల్ , ఫార్మసీ కంపెనీలు పెడితే రాని వాతావరణ ఇబ్బందులు, బయో డీజిల్ కంపెనీకి ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. అగ్రకులాల రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ ఆందోళన జరిగిందని వెల్లడించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చిన పరిశ్రమను అడ్డుకోవడం ఏమిటని నిలదీశారు. బీసీ బిడ్డలు గొర్ల, బర్లు, పందుల పెంపకాలకి పరిమితం కావాలా అని ఆగ్రహించారు. ప్రభుత్వం ఇటువంటి ఫ్యాక్టరీలను ప్రోత్సహించాలని కోరారు. వెనుకబడిన వర్గాల ప్రజలు అగ్రకుల నేతల మాటలను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ నేతలు రాజేందర్, అనంతయ్య, చంద్రశేఖర్ గౌడ్, జక్కుల వంశీ, నిమ్మల వీరన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా...బక్రీద్

- ప్రశాంతంగా ముగిసిన సామూహిక ప్రార్థనలు
- సాధుల్లానగర్ ఈద్గాను దర్శించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి
- ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే 'మర్రి'





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బక్రీద్ పర్వదినాన్ని శనివారం మల్కాజిగిరిలో ముస్లింలు ఆనందోత్సాహాల నడుమ ఘనం గా జరువుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా లలో సామూహిక ప్రత్యేక ప్రార్థనలు జరిగా యి. మల్కాజిగిరి, మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్, గౌతంనగర్, వినాయక్ నగర్, నేరేడ్ మెట్ డివిజన్ లలో మసీదు, ఈద్గాలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ముస్లిం లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రార్థనలనం తరం ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలువుకున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈద్గాల వద్ద కు చేరుకుని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మౌలాలి డివిజన్ సాదుల్లా నగర్ ఈద్గాను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం

మిగతా 2లో

## ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

### ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. శనివారం 130 సుభాష్ నగర్ భాగ్యలక్ష్మి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అలస్కా ప్లే స్కూల్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల విద్యా ప్రారంభంలో

మిగతా 2లో


## వైకుంఠనాధుని సేవలో మంత్రి పొన్నం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీవారి 20వ వార్షిక బ్రహ్మోత్స వాల్లో బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. శనివారం నాటి స్వామివారి సేవలో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మంత్రికి స్వామి వారి తీర్థప్ర సాదా లను అందజేశారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లా డుతూ.. బ్రహ్మోత్సవాలను బాలాజీ భవన్ అధికారులు బ్రహ్మాండంగా నిర్వహిస్తు న్నారని అన్నారు. బ్రహ్మోత్సవాలని తిలకించేందుకు వస్తున్న భక్తులకు జరుగుతున్న ఏర్పాట్లపై ఆరా తీశారు. భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని ఆయన దయ కు పాత్రులు కావాలని కోరారు. చివరి రోజు బ్రహ్మోత్సవాలలో శ్రీవారిని దర్శించుకోవడం తనకు ఆనందంగా ఉందని చెప్పారు. అనంతరం టిటిడి తరపున త్రినాథ్ బాబు శ్రీవారి చిత్రపటాన్ని మంత్రికి బహుకరించారు.

# వృద్ధుల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా 'సారధి'

## పాలసీబజార్ సీబీఓ అమిత్ ఛాబ్రా



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో వృద్ధుల సంఖ్య పెరుగుతుందని, ఈ నేపథ్యంలో వీరి సంరక్షణే లక్ష్యంగా 'సారధి' ప్రవేశపెట్టామని పాలసీబజార్ సీబీఓ అమిత్ ఛాబ్రా తెలిపారు. ఆరోగ్య సంరక్షణకు అనుకూలమైన, విశ్వసనీయమైన మద్దతు అవసరమని గ్రహించామన్నారు. అందులో భాగంగానే బీమా భాగస్వాముల సహకారంతో ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ సేవ ద్వారా సరైన ఆరోగ్య బీమా ఎంపిక, క్లెయిమ్ ప్రక్రియలో ప్రత్యక్ష సహాయం, వ్యక్తిగత ఫాలో-అప్లు ఉంటాయన్నారు. వృద్ధులకు ప్రతి దశలోనూ సారథిగా నిలుస్తుందన్నారు. ఎన్ఆర్ఐలు తమ తల్లిదండ్రుల కోసం బీమా తీసుకునే విధంగానే, భారత్లోని ఇతర నగరాల్లో ఉన్న తల్లిదండ్రుల కోసం ఆరోగ్య బీమా తీసుకోవచ్చన్నారు. ఇది వారికి అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యక్ష మద్దతు అందేలా చేస్తుందన్నారు. ఈ విధంగా సారథి వృద్ధులకు నమ్మకమైన ఆరోగ్య బీమా మార్గదర్శిగా మారుతుందన్నారు. వృద్ధుల ఆరోగ్య బీమా ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తూ.. కుటుంబ సభ్యులపై భారం తగ్గించేలా ప్రతి దశలోను మద్దతు అందిస్తుందన్నారు. వైద్యశాలలతో సమన్వయం, డాక్యుమెంటేషన్ సహాయం, అంబులెన్స్ ఏర్పాటు వంటి అవసరాల్లో సారథి టీమ్ వారితో కలిసి నడుస్తుందన్నారు. హోమ్ హెల్త్కేర్ సర్వీసులు, డయగ్నస్టిక్స్ సెంటర్లు వృద్ధుల అవసరాలకు అనుగుణంగా పనిచేసే ఇతర సేవలతో భాగస్వామ్యం చేస్తూ, బీమా పాలసీలలో భాగమైన అదనపు లాభాలను కల్పిస్తుందన్నారు. సభ్యులకు ప్రత్యేకంగా 24/7 రిలేషన్షిప్ మేనేజర్ అందుబాటులో ఉంటారన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు, అవసరమైన సమాచారం అందించేందుకు, కొంతసేపు మాట్లాడుకోవాలనిపించినా వినడానికి అందుబాటులో ఉంటారన్నారు. పాలసీ రెన్యువల్, ప్రీమియం చెల్లింపుల వంటి విషయాల్లో వ్యక్తిగత కాల్, ఎస్ఎంఎస్, వాట్సాప్ ద్వారా తెలియజేయబడతాయని పేర్కొన్నారు. వృద్ధులకు బీమా క్లెయిమ్ ప్రక్రియను సులభంగా మార్చేలా రూపొందించామని తెలిపారు. డాక్యుమెంటేషన్ సహాయం, డోర్స్టెప్ పికప్, డిజిటల్ విషయంలో సహాయం కలదన్నారు. 'మీరు ఎలా ఉన్నారు' అని మనసుకు హత్తుకునే కాల్ మానవీయతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. మారుతున్న ప్రపంచంలో సారథి భారత్లో వృద్ధులకు, విదేశాల్లో ఉన్న వారి కుటుంబాలకు ఒక నమ్మకమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు.

## గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జిని మరమ్మతులు చేయలేక పోయింది

### కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి క్రాంతి ముదిరాజ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసి ఫతేనగర్ బ్రిడ్జ్ నిర్మాణం చేయలేక పోయారని ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి క్రాంతి ముదిరాజ్ ఆరోపించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ అధికారంలో ఉండి పదేళ్లు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సతీష్ గౌడ్ శిథిలావస్థకు చేరిన బ్రిడ్జ్ నిర్మాణం చేయలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు అవుతుందని, సవత్సరాలు గడిచినా చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. గడిచిన పదేళ్లలో బ్రిడ్జ్ నిర్మాణం చేయలేక పోయారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం తప్ప ఏమీచే యలేక



పోయారన్నారు. బీఆర్ఎస్ నాయకుల తీరు ప్రజలు కేసీఆర్ ను నమ్మే పరిస్థితిలో లేరని గమనించాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వంలో ఫతేనగర్ బ్రిడ్జ్ నిర్మాణం చెప్పటి ఈ సమస్య గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసు కెళ్లి వాహన దారులకు ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కల్పిస్తామని క్రాంతి ముదిరాజ్ స్పష్టం చేశారు .

## ఎస్ఆర్ యూనివర్సిటీలో ప్లేస్‌మెంట్, రూ.51 లక్షల వార్షిక ప్యాకేజీతో..

### 1200 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక, సక్సెస్ మీట్‌లో వెల్లడి..




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: విద్యార్థుల ఉద్యోగ విజయాలను పురస్కరించుకుంటూ ఎస్ఆర్ యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం గ్రాండ్ ప్లేస్మెంట్ సక్సెస్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విశ్వవిద్యాలయం సంస్థలతో ఉన్న బలమైన అనుసంధానాన్ని,విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన శిక్షణను కెరీర్ అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా ఛాన్సలర్ ఏ.వరద రెడ్డి మాట్లాడుతూ, ఈ విజయాలు సంస్థ అవసరాలను గుర్తించి, విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించిన ఫలితంగా సాధ్యమయ్యాయి. వారి ఆసక్తిని ప్రోత్సహిస్తూ అన్ని కోణాల్లో వారిని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అన్నారు. ఈ విజయాల్లో కీలకంగా పనిచేసిన డీన్లు,శాఖాధిపతులు,డైరెక్టర్లు ,ప్లేస్మెంట్ సమన్వయకర్తలు అందరి కృషిని అభినందించారు.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ,ప్లేస్మెంట్ విజయాలతో పాటు, విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించేందుకు అనేక అంతర్జాతీయ విశ్వవిద్యా యాలతో మేము ఎమ్ ఓ యు లు కుదుర్చుకున్నాం. అలాగే మా ఎస్ఆర్ ఐ ఎస్ ఇంక్యూబేషన్ కేంద్రం ద్వారా విద్యార్థుల స్టార్టప్ ఆలోచనలకు సీడ్ ఫండింగ్ ద్వారా మద్దతు అందిస్తున్నాము. ఈ దిశగా కృషి చేసిన డీన్లు, ప్లేస్మెంట్ బృందం, ఉపాధ్యాయుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేట్ డైరెక్టర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ జి. సునీల్ రెడ్డి ఈ విద్యా సంవత్సరానికి గల ప్లేస్మెంట్ నివేదిక ను సమర్పించారు. ఈ సంవత్సరం 1200 మందికి పైగా విద్యార్థులు వివిధ ప్రఖ్యాత సంస్థలలో ఉద్యోగాలకు ఎంపిక కావడం విశ్వవిద్యాలయా నికి గర్వకారణమని తెలిపారు. ఈ ఏడాది ఎస్ ఆర్ యూనివర్సిటీ క్యాంపస్ను సందర్శించిన సంస్థలలో మైక్రోసాఫ్ట్,సేల్స్ఫోర్స్, సర్వీస్నౌ, పేపాల్, ఫ్లిప్కార్ట్ నీన్, ష్నైడర్ ఎలక్ట్రిక్, ఇన్ఫోసిస్, క్యాప్జెమిని,యాక్సెంచర్, కాగ్నిజెంట్, హ్యుందాయ్, బోష్, టోషిబా, టెక్ మహీంద్రా వంటి ప్రఖ్యాత మల్టీనేషనల్ సంస్థలు ఉన్నాయి. ఈ సంవత్సరం విద్యార్థులు అందుకున్న అత్యధిక జీత ప్యాకేజీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వార్షికంగా 51 లక్షలు,44 లక్షలు,34.4 లక్షల జీత ఆఫర్లు లభించడం విశ్వవిద్యాలయం విద్యార్థులకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలను కల్పించడం పై ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా ఛాన్సలర్ వరద రెడ్డి, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. అర్చనా రెడ్డి,కలిసి ప్లేస్మెంట్ పొందిన విద్యార్థులకు అభినందన పత్రాలు ఆఫర్ లెటర్లు అందజేశారు. వారు విద్యార్థుల ప్రతిభ, శ్రమ సాధనను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి. మహేష్ విభిన్న స్కూళ్ల డీన్లు ,శాఖాధిపతులు, ఉపాధ్యాయులు,ప్లేస్మెంట్ టీమ్,ప్లేస్మెంట్ పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని వేడుకను స్ఫూర్తిదాయకంగా మార్చారు.

## ఆచారి పుట్టినరోజున మొక్కలు నాటిన బిజెపి నాయకులు



మాడ్గుల, మేజర్న్యూస్ : జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి 59వ జన్మదిన వేడుకలను శుక్రవారం మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఆర్కపల్లి 263 బూత్ బిజెపి అధ్యక్షులు బండ మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆచారి పుట్టినరోజును పురస్కరించుకొని గ్రామ రహదారుల వెంట వివిధ రకాల మొక్కలు నాటారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఆచారి జన్మదిన వేడుక ల్లో భాగంగా బిజెపి గ్రామకమిటి అధ్వర్యంలో ఆర్కపల్లి గ్రామపంచాయతిలో వారం రోజుల పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని బిజెపి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిప్పల్ల యాదయ్య, కొల్కులపల్లి బిక్కు, ఆదిమల్ల గిరి, లక్ష్మణాచారి, ఏర్పుల సైదులు, గౌర శ్రీశైలం, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

మొదటి పేజీ తరువాయి :ఆడుతూ పాడుతూ విద్యను అభ్యసింపచేయడంలో ప్లే స్కూల్ లు ఎంతగానో ఉపయోగపడతాయ న్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ హేమలతా సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, భాగ్యలక్ష్మి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంటి మల్లేష్, యాదగిరి, నరేందర్ రెడ్డి, ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా...బక్రీద్

మొదటి పేజీ తరువాయి :

ఎమ్మెల్యే, ముస్లిం సోదరులను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీక 'బక్రీద్': ఎమ్మెల్యే మల్లి రాజ శేఖర్ రెడ్డి భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక 'బక్రీద్' పండుగ అని మల్కాజిగిరి ఎమ్మెల్యే – మల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావర ణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటా రని తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షు డు మోనార్ భాగ్యానంద్, మహమ్మద్ ఉస్మా న్, డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య , సీనియర్ నాయకులు అమీనుద్దీన్, ఇబ్రహీం, ఆదినారాయణ,జోగు శ్రీనివాస్, హబీబుద్దీన్, బుద్ది నర్సింగ్ రావు, వంశీ ముదిరాజ్,నవాబ్, లియానత్ అలీ,హాఫీజ్, అలీముద్దీన్, మారుతీప్రసాద్ తో పాటు స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# యువ వైద్యుడి అదృశ్యం

సైదాబాద్.. సర్టిఫికెట్స్ రెన్యువల్ కోసమని వెళ్లిన ఓ యువ వైద్యుడు అదృశ్యమైన ఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పూసల బస్తీలో నివసించే వైద్యుడు సాయిరాం( 32) తన సర్టిఫికెట్స్ రెన్యువల్ చేసుకోవడానికి కోఠి లోని ఐఎంఏ కార్యాలయానికి వెళ్లి తిరిగి రాలేదు. తండ్రి రామకృష్ణ ఐఎంఏ కార్యాలయానికి వెళ్లి విచారించగా అక్కడికి రాలేదని తెలిపారు. బంధువులు, స్నేహితులతో ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కు అందజేత

### మీర్‌పేట్ బిఆర్ఎస్ నాయకుల చేత చెక్కులు అందుకున్న బాధితులు

బాలాపూర్ మేజర్ న్యూస్ : పలువురు పేదలకు వారి కుటుంబ సభ్యులు అనారోగ్యరీత్యా ఆసుపత్రిలో చేరి వైద్య సదుపాయ కోసం సీఎం సహ నిధి ఎంతో అవసరమని బి ఆర్ ఎస్ నాయకులు పేర్కొన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలువురు పేదలకు వారి కుటుంబ సభ్యులు అనారోగ్యరీత్యా ఆస్పత్రిలో చేరి వైద్య సదుపాయం పొంది ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా భరించలేనీ వారికి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి సహాయ సహకారాలతో వర ప్రదాయ నిదిగా మారిన సీఎం సహాయనిధి నుండి లబ్ధిదారులకు శుక్రవారం జిల్లెల్ గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు లబ్ధిదారులకు చెక్కులను బి ఆర్ ఎస్ నాయకుల చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఏ.భూపాల్ రెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల పద్మ అంజయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరూర్ బాల్ రాజ్, మహిళా అధ్యక్షురాలు జమలాపూర్ సునీత బాలరాజు, విజయలక్ష్మి, నాయకులు, సాయి, సహదేవ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులను

### సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్ కృష్ణయ్య

చేవెళ్ళ, మేజర్‌న్యూస్ : భూసమస్యల పరిష్కారానికి గ్రామాల్లో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చేవెళ్ల, ఇబ్రహీంపల్లి వార్డులో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చి భూభారతి చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు వివిధ కారణాలతో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూసమస్యల పరిష్కారానికి గ్రామాల్లో ఈనెల 20వ తేది వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఆయా గ్రామాల్లో నిర్వహించే సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం ఛైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, మాజీ వార్డు సభ్యులు రవీందర్‌గౌడ్, గ్రామస్థులు గుండాల రాములు, జగన్‌గౌడ్, నర్సింలు, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# సిద్ధాంతానికి కట్టుబడి పనిచేస్తేనే బీజేపీలో గుర్తింపు : అధ్యక్షుడు ప్రసాద్ రాజు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే ప్రతి నాయకుడు, కార్యకర్తకు భారతీయ జనతా పార్టీలో తప్పనిసరిగా తగిన గుర్తింపు లభిస్తుందని అధ్యక్షుడు ప్రసాద్ రాజు సూచించారు. శనివారం బిజెపి పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బాచుపల్లి బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ రాజు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కార్యవర్గ సభ్యులు పనిచేయాలని అన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలకు అంకితమై పార్టీలో అందరితో సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా పాల్గొని పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. పార్టీ కొరకు పనిచేస్తున్న వారిని గుర్తించి వారి యొక్క నిబద్ధత, పార్టీ పట్ల శ్రద్ధ, పార్టీకి కేటాయించే సమయము, క్రమశిక్షణ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని క్రియాశీలకంగా పనిచేసే కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతన కమిటీ సభ్యుల యొక్క బాధ్యతలు శనివారం నుండి అమలులోకి వస్తాయని ప్రకటించారు. గతంతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ చాలా శక్తివంతంగా తెలంగాణలో ఏర్పడిందని పార్లమెంట్ ఎలక్షన్లలో తెలంగాణలో 8 మంది ఎంపీలను గెలుచుకున్న పార్టీ బిజెపి అని గుర్తు చేశారు. మల్కాజ్గిరి సిట్టింగ్ స్థానం సైతం బీజేపీ గెలుచుకుందని తెలియజేశారు.

**నూతన కార్యవర్గ సభ్యులు...** ప్రధాన కార్యదర్శులుగా గజ్జల సంతోష్ కుమార్, నారాయణమూర్తి, ఉపాధ్యక్షులుగా గోపతి సురేష్, శివ గణేష్, ఉదయ్ కిరణ్, విజయ్ కుమార్, కార్యదర్శులుగా సునీల్ రెడ్డి, హరిత, విజ్ఞాన్ రెడ్డి, అమర్నాథ్ ట్రెజరర్ గా ప్రహ్లాద్ లను ప్రకటించారు. అదేవిధంగా డివిజన్ ఇన్చార్జులుగా 1వ డివిజన్ భార్గవి రెడ్డి, 15 డివిజన్ సాయి కృష్ణారెడ్డి, 16వ డివిజన్ రేపన్ కాసి, 17వ డివిజన్ శివప్రసాద్, 18వ డివిజన్ కృష్ణారెడ్డి, 19 డివిజన్ కాసాని సంతోష్, 27 డివిజన్ అశోక్ నాయక్, 21 డివిజన్ పావని రెడ్డి లను ప్రకటించారు.

# యోగాపై అవగాహన కార్యక్రమం









చార్మినార్, మేజర్ న్యూస్; అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని చార్మినార్ మోతి గల్లి జిహెచ్ హెచ్ సూపర్ ఇండెంట్ ఆధ్వర్యంలో యోగా అవగాహన కార్యక్రమం జరిగింది. చార్మినార్ పంజీష 2 లోని యు పి హెచ్ సి ఓ పి డిలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. డయాబెటిక్ థైరాయిడ్ హైపర్టెన్షన్ తదితర వ్యాధిగ్రస్తులకు ఏఏ యోగాసనాలు చేస్తే వ్యాధి నయం అవుతుందో వాటి గురించి ఈ అవగాహన కార్యక్రమంలో వివరించారు. యోగాసనాలు ద్వారా కరోనా వంటి వైరస్ ను ఎలా ఎదుర్కోవచ్చో ఈ కార్యక్రమంలో వివరించారు. నిత్యజీవితంలో యోగాను ఒక దైనందిక చర్య చేసుకుంటే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో కూడా ఈ కార్యక్రమంలో వివరించారు.

# మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి మండలం, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, డబుల్ బెదురూమ్ ఇండ్ల సముదాయ సమీపంలోని ఈద్గా వద్ద మండల మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సుమారు ఐదు వేల మంది ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం ఒకరికొకరు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సొసైటీ వారు మాట్లాడుతూ త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీక బక్రీద్ అని అన్నారు. ఈ బక్రీద్ పర్వదినాన ముస్లిం సోదరులు మేకలు, గొర్రెలను ఆ అల్లాకు బలిచ్చిఅందులో ఒక భాగాన్ని పేదలకు, మరో భాగాన్ని బంధుమిత్రులకు, మూడవ భాగాన్ని కుటుంబ సభ్యులకు పంచుతూ త్యాగం, ప్రేమ, సమానత్వానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తుందన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటామని తెలిపారు.



## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ నీకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సతీష్ అరోరా



కూకట్ పల్లి మేజర్ న్యూస్,కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ నీకర్ జన్మదిన అడుగుల శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా ఆయనకు శాలువాతో సత్కరించారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో . పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, శరత్, రాదే శ్యామ్, నాగేశ్వరరావు, సత్య ప్రకాష్ , లక్ష్మణ్, చిక్కం వంశీ, పాతూరు గోపి, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్, ప్రభాకర్, దినేష్, మోజెస్, రావెల్, నాని,సురేష్ రెడ్డి, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు

# కాలేజ్ నిర్మాణంలో ఇతర అంశాలలో అభివృద్ధికి తమ కృషి ఎప్పుడు ఉంటుంది


## తీగుల్ల పద్మారావు గౌడ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; సితాఫలమండీ ప్రభుత్వ డిగ్రీ కాలెజి ని ఉత్తమ విద్యా సంస్థగా తీర్చిదిద్దేలా తమ వంతు కృషి చేస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గా కొత్తగా నియమితురాలైన డాక్టర్ జి.బంగ్ల భారతి శనివారం పద్మారావు గౌడ్ తో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. కొత్త భవనాల నిర్మాణం, ఇతర్రతా అంశాల్లో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ 2015 లో తమ కృషి కారణంగా సితాఫలమండీ స్కూల్ లో జూనియర్ , డిగ్రీ కాలేజీలు ఎర్పటయ్యాయని తెలిపారు. కొత్త భవనాల నిర్మాణానికి రూ.29.75 కోట్ల మేరకు నిదులను గతంలో మంజూరు చేయించమని తెలిపారు. డిగ్రీ కాలేజీని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ భారతి తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆవిష్కరణలకు వేదికగా మారిన బోవర్ ఫౌండర్స్ అరీనా

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశ యువతలో ఏర్పడుతున్న ఆవిష్కరణ మేధస్సును వెలికి తీసే లక్ష్యంతో బోవర్ స్కూల్ ఆఫ్ వ్యవస్థాపక విద్య హైదరాబాద్లోని తమ ప్రాంగణంలో ప్రారంభించిన ఫౌండర్స్ అరీనా పోటీ ప్రారంభ ఎడిషన్గా వైభవంగా నిర్వహించబడింది, ఇందులో మూడు వయో విభాగాలైన జూనియర్ (18 ఏళ్లు లోపు), ఓపెన్ (18–30), ప్రో (30 పైబడినవారు లేదా నమూనా సిద్ధంగా ఉన్నవారు) విభజనల ద్వారా వయస్సు, అనుభవంతో సంబంధం లేకుండా సమాన అవకాశాలను కల్పిస్తూ, 200కంటే అధిక దరఖాస్తుల నుంచి ఎంపికైన 150కు పైగా యువ ఆవిష్కర్తలు తమ వ్యాపార ఆలోచనలను ప్రత్యక్షంగా ప్రజెంట్ చేయగా, స్థిర ఉత్పత్తులు, విద్యా పరిష్కారాలు, ఆర్థిక వ్యవస్థల సాంకేతికత, సామాజిక అభివృద్ధి రంగాలలో వారు చేసిన వినూత్న ప్రదర్శనలను పరిశ్రమల నిపుణులు, పెట్టుబడిదారులు, మెంటర్లు జ్యూరీగా వ్యవహరిస్తూ ధృవీకరణాత్మకంగా అంచనా వేసి, ప్రత్యక్ష ప్రశ్నోత్తరాల ద్వారా మార్గదర్శక అభిప్రాయాలను పంచుకోగా, విజేతలకు బహుమతులు కేటాయించడమే కాకుండా, ఇంకా అభివృద్ధి చెందే అవకాశాలకు మార్గం సుగమం చేసి, విద్యార్థుల స్థాయిలో నుంచే వ్యవస్థాపకతను జీవన పాఠ్యంగా అందించేందుకు బోవర్ ఏర్పాటు చేసిన మూడు విడతల విద్యా విధానమైన సీడ్ (తరగతులు 3 నుండి 10 వరకు), పూర్తిస్థాయి పట్టభద్రుల కోర్సు (మూడు సంవత్సరాల కాలంతో), మరియు ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్నవారిని వ్యవస్థాపక దిశగా మలచే లీడ్ కార్యక్రమాల ద్వారా, భారతదేశంలో వ్యవస్థాపకతకు అత్యంత సమగ్రమైన శిక్షణా వ్యవస్థను నిర్మించేందుకు కృషిచేస్తూ, ముఖ్యంగా ఈ పోటీ యువతలో ఆలోచన నుంచి ఆమోదం దాకా, ప్రదర్శన నుంచి పెట్టుబడిదారుల పరిచయం దాకా, ప్రతి స్థాయిలో దృశ్యమానత కల్పించడంతో పాటు, పెరుగుతున్న పెట్టుబడి మార్కెట్ లో యువ ఆవిష్కర్తల స్థానం గుర్తించడానికి వేదికగా నిలుస్తూ, జూనియర్ విభాగంలో నోహ్ అనిస్ నాథని, తస్విక గుజ్జరి మొదటి రెండు స్థానాల్లో నిలిచి నగదు బహుమతులు పొందగా, అదే విభాగంలో 7వ తరగతి పై విద్యార్థులుగా క్షేమ గిరీష్, దక్ష వల్లేరి ఉత్తమ పిచర్లు గా ఎంపికయ్యారు, ఓపెన్ విభాగం లో బయో ఇంధన రంగానికి చెందిన లక్ష్మీ నారాయణన్ ప్రథమ బహుమతిని అందు కోగా, డ్రోన్ సేవల ఆధారిత ఆవిష్కరణను ప్రతిపాదించిన కార్తికేయ, హాసిని ద్వితీయ స్థానం సాధించారు, ప్రో విభాగంలో మొదటిసారి మౌఖికంగా సేవలు అందించే పోషక ఆహార ఉత్పత్తిని అభివృద్ధి చేసిన రాజేష్, అంజలి గుప్తా జ్యూరీ మెప్పును పొందగా, తాజా ఉత్పత్తుల డెలి వరీ సేవల రంగానికి చెందిన గిరిజకాంత్ రన్నరప్ అవుతూ నగదు బహుమతులు అందుకున్నారు, ఇలా ఈ పోటీ పాల్గొన్న ప్రతి యువ ఆవిష్కర్తకు తమ ఆలోచనలకు నేరుగా మార్కెట్, మెంటార్, పెట్టుబడి అవకాశాలను సమర్పించే వేదికగా ఫౌండర్స్ అరీనా నిలిచిందని నిర్వాహకులు పేర్కొనడంతో పాటు, ఇది కేవలం ఒక రోజు నిర్వహించబడిన కార్యక్రమంగా కాకుండా, బోవర్ ఏర్పాటు చేసిన ఆవిష్కరణ విద్యా దిశలో దీర్ఘకాలిక ప్రయాణానికి ఇది శంకుస్థాపనగా నిలుస్తుందంటూ, వ్యవస్థాపక తకు మార్గదర్శకంగా నిలిచే తరం సిద్ధమవుతోందని స్పష్టం చేశారు.




IN THE COURT OF THE HON'BLE II ADDL . SENIOR CIVIL JUDGE:Medchal Malkajgiri District AT: Kushaiguda

O.S. No. 326 OF 2025

BETWEEN:-

P. Hamsaveni & others ... Plaintiffs

AND

Thasildhar Malkajgiri Mandal Medchal Malkajgiri District and another … Defendants

To

The All concerned.

Please take notice that the Plaintiffsabove named has filed O. S. No. 326 of 2025 for grant of declare the plaintiffs as only legal heir of Late.M. P. Balanif any person or persons have any right or claim may appear before Hon'ble II ADDL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT at Kushaiguda, if any person or persons having any claim or objection May appear before the above Court on 30/06/2025 in person or through Advocate By 10:30 AM orelse the matter will be decided as per Law.

( By the order of the court )

E. Santhoshi - Advocate H.No. 10-268/1,Vasanthapuri Colony, Malkajgiri, Malkajgiri X Roads, Hyd- 047.

Mob: 6300942812

# జవహర్‌నగర్‌లో భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

## ముస్లింసోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సీఐ సైదయ్య ఎస్సైలు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్‌ను ముస్లింలు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని అన్ని ఈద్గాలలో శనివారం బక్రీద్ ఈదుల్ జుహ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి అధ్యక్షులు మహ్మద్ పాషామియా, కార్యదర్శి టి కాలేషాలు తెలిపారు. వెంకటేశ్వర కాలనీ నయా ఈద్గాలో సయ్యద్ ముబాషీర్ (అబ్బు), ఎండి మునవర్, సయ్యద్ మౌలానా అక్తర్, మోహినుద్దీన్, అంబేద్కర్ నగర్ ఈద్గాలో ఎండి ఉమర్ షరిప్, నూరోద్దీన్, ఆలియా అక్రమ్, మల్కారం ఈద్గాలో ఎండీ షాబూద్దీన్(అబ్బు), ఫరానగర్ ఈద్గాలో ఎండీ కరంఖాన్, అరుందతినగర్ ఈద్గాలో సేక్ సుల్తాన్ వైఎస్ఆర్‌నగర్ ఈద్గాలో ఎండీ జావీద్‌ల ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గోన్నారు. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈసందర్భంగా జవహర్‌నగర్ సీఐ సైదయ్య, ఎస్సైలు ఇద్రిస్ ఆలీ, రాంనాయక్, వేణుమాదవ్, లక్ష్మణ్ జవహర్ నగర్‌లోని ఈద్గాలలో ప్రార్థనలో పాల్గోని, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ... మంచికి, మానవత్వానికి చిహ్నంగా మ్మద్ ప్రవక్త నిలుస్తాడన్నారు. పరమత సహనం కలిగి ఉండాలని, శాంతి సామరస్యాలు పెంపొందించాలని పేర్కోన్నారు. అన్ని ఈద్గాల వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో హబీబ్, షపి, హకీమ్‌ఖాన్‌సాబ్, వహిద్, సోహెల్, మోహిత్, మౌలానా అప్జల్ , ఇస్మాయిల్, మస్తాన్ తదితరులు పాల్గోన్నారు.

# కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : విదేశీ పర్యటనను దిగ్విజయంగా పూర్తిచేసుకొని హైదరాబాద్ నగరానికి చేరుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఘన స్వాగతం పలికి, స్వదేశీ ఆగమన శుభాకాంక్షలు తెలియజేశారు. విదేశీ పర్యటనలో భాగంగా యూకె, యూఎస్ఏ దేశాలలో పర్యటించి డల్లాస్ నగరంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నారై విభాగం వారి అధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను దిగ్విజయంగా పూర్తి చేసుకొని తిరిగి హైదరాబాద్ నగరానికి చేరుకొన్నారు. ఈ సందర్బంగా తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల బృందం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, కొత్త ప్రభాకర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ చైర్మన్ కె.రవీందర్ రావు తదితరులు ఉన్నారు.

# మైనార్టీల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి : జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ముస్లింల అభ్యున్నతి కోసం సీఎం కృాఎషి చేస్తున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా,మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమెట్ ,భిక్షపతి నగర్,సుభాష్ చంద్రబోస్ నగర్ లో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రార్థనలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని,అన్ని కులాలు,మతాలను సమానభావంతో చూస్తున్న సీఎం .రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ,సయ్యద్ గౌస్,సయ్యద్ తహెర్,లాలూ పటేల్,ముజీబ్,నుమాన్ బీన్ సయ్యద్,ఎస్ కె యూసుఫ్,సయ్యద్ పాషా,ఎం డి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత పార్టీ నిర్మాణంలో భాగంగా నూతన కమిటీ ఏర్పాటు

కొంపల్లి మేజర్ న్యూస్ : సంస్థాగత పార్టీ నిర్మాణంలో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి ఆదేశాల మేరకు దుండిగల్ మున్సిపల్ భాజపా అధ్యక్షులు పీసరి కృాఎష్ణారెడ్డి అధ్యక్షతన దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ పూర్తి స్థాయిలో కమిటీ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పీసరి కృాఎష్ణారెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల కష్టసుఖాలను పంచుకుంటూ అధికార పార్టీ ఆగడాలను అడుగడుగునా ఎండగడుతూ పార్టీ యొక్క విధి విధానాలను విస్తృాఎతంగా క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్తూ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా అందరూ కృాఎషి చేయాలని నూతన కార్యవర్గానికి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు దాసరి శ్యామ్ రావ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఏ మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు ఏ శ్రీశైలం యాదవ్, డి ప్రభాకర్ రెడ్డి, ఆకుల మల్లేష్, ఏ శ్రీనివాస్ యాదవ్, ఆర్ నర్సింహా చారి, ఆకుల విజయ్, వెంకటేష్ నాయక్, ఎం అతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ★దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ నూతన కమిటీ సభ్యులు★ ఉపాధ్యక్షులుగా నడికట్ల రోజా, ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్, అకినబోయిన సాయి యాదవ్, ప్రధాన కార్యదర్శిలుగా దమ్మగారి సీతారాంరెడ్డి, తురాయి భాను గౌడ్, కోశాధికారిగా కొమ్ము ప్రశాంత్, కార్యదర్శులుగా ఎస్ లత, రాజ్ కుమార్ ముదిరాజ్, నర్సింహా చారీ, మాలోత్ శివ నాయక్ లను బీజేపీ మున్సిపల్ కమిటీ వివిధ బాధ్యతలలో నియమించడం జరిగింది.

# సందడి చేసిన 'వావ్' మ్యూజిక్...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః బాలు,ఇళయరాజ జన్మదిన వేడుకలు వావ్ మ్యూజిక్ సంస్థ ఆధ్వర్యంలో జరిగింది.వ్యవస్థాపకులు వెంకటలక్ష్మి ఈ వేడుకను నిర్వహించింది.సమాజసేవకురాలు పి.అంజనీకుమారిని ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.శ్రీనివాసరావు,సిరి పాల్గొన్నారు. సుబ్బరాజు, ప్రశాంత్,జాబీర్ హుస్సేన్,ప్రశాంత్,వెంకటేశ్వర్లు,రమణారెడ్డి -పాటలను ఆలపించారు. ఆలూరి ఫౌండేషన్ ఆలూరి విల్సన్,ఇందిరా ఫౌండేషన్ ఇందిరా,రాగరంజని నాగమణి,రమణి పాల్గొన్నారు.ఆర్టీసీ క్రాస్ రోడ్స్ కళాభారతిలో ఈ పాటల పండుగ జరిగింది.

# హాఫీజ్‌పేట్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు



హాఫీజ్ పేట్,మేజర్ న్యూస్ : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం కొండాపూర్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. న్యూ హాఫీజ్పేట్లోని నమాజ ఈదుల్ అజహ ఈద్గా దర్గాహ షరీఫ్ హజ్రత్ సాలార్ ఏ దర్గా ముతవల్లి సజ్జాద నషీన్ సుల్తాన్ అహ్సన్ -ఉద్-దౌలా సాహబ్ ఆధ్వర్యంలో ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృాఎతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం హంపీ థియేటర్ లో కళాకారులు భరతనాట్యం, కూచిపూడి నృాఎత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి రాజేశ్వరి తన ప్రదర్శనలో స్వరజతి, జావళి, అర్ధనారీశ్వరం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. అనంతరం శ్రీముఖి నృాఎత్యాలయం నాట్య గురువు కుమారి మనస్విని కోసూరు శిష్య బృాఎందం కూచిపూడి నృాఎత్య ప్రదర్శనలో రంగ పూజ, గజవదన బేడువే, జయము జయము, ముద్దుగారే యశోద, గరుడ గమన, నారాయణతే నమో నమో, కృాఎష్ణం కలయసఖి, కృాఎష్ణ శబ్దం అంశాలను శ్రీ మనస్విని, అంజనా, రుక్మిణి, హిమశ్రీ, శ్రీలేఖ, భువన, సహస్ర, హరిణి, దివ్య శ్రీ, ఆరాధ్య, శ్రీనిక, రుత్విక, అన్విక, విజయ శ్రీ, పూర్వీక, మాన్విత, హరి హర మొదలైన కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.



# సైలెంట్ కిల్లర్ బ్రెయిన్ ట్యూమర్

## నేడు ప్రపంచ మెదడు ట్యూమర్ దినోత్సవం

## డా. వి. బ్రహ్మ ప్రసాద్, న్యూరో సర్జన్ అపోలో హాస్పిటల్స్, సికింద్రాబాద్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :'బ్రెయిన్ ట్యూమర్ చాల ప్రమాదంగా మారుతోందని డా. వి. బ్రహ్మ ప్రసాద్, న్యూరో సర్జన్ అపోలో హాస్పిటల్స్ తెలిపారు. జూన్ 8 ప్రపంచ మెదడు ట్యూమర్ దినోత్సవం సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మ ప్రసాద్ మాట్లాడుతూ, సైలెంట్ కిల్లర్ గా మారిన ఈ బ్రెయిన్ ట్యూమర్ ప్రాణాలు పోయేంతవరకూ గుర్తించటం లేదు. దీంతో ఈ వ్యాధి వచ్చిన కేసులు ప్రాణాంతకమవుతున్నాయి. ప్రతి ఏటా ఈ బ్రెయిన్ ట్యూమర్ కేసులు పెరుగు తున్నాయని తెలిపారు. ప్రతీ ఏడాది కొత్తగా 12 వేల మంది ఈ బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్నారని గ్లోబల్ ఆస్పత్రి న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్‌చట్నాలి తెలిపారు. దాదాపు 8 నుంచి 10 శాతం మంది ఈ బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్నారు.ఇది ఎక్కువగా పిల్లలు, యువకులపై తీవ్ర ప్రభావం చూపుతోంది.యువకుల్లోనే ఎక్కువ....ఈ బ్రెయిన్ ట్యూమర్ యువకుల్లో ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా 25 నుంచి 35 సంవత్సరాలలోపు వారి ఈ వ్యాధి బారిన పడుతున్నారు. సకాలంలో దీనిని గుర్తించకపోవడం వల్ల చిన్న వయస్సులోనే చనిపోతున్నారు. ఈ బ్రెయిన్ ట్యూమర్ వచ్చిన వాళ్ళల్లో 3వ వంతు మంది అయిదు సంవత్సరా లలోపే చనిపోతున్నారు. సాధారణంగా అవగాహనా లోపం వల్ల మెదడు కణుతులు ప్రారంభదశలో సరిగ్గా కను క్కోలేకపోతున్నారు. పిల్లల్లో కూడా ఈ బ్రెయిన్ ట్యూమర్ ఎక్కువగా వస్తోంది 5 నుంచి 15 సంవత్సరాల లోవు పిల్లలో బ్రెయిన్ ట్యూమర్లు ఉంటున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు.ఎందుకు వస్తాయంటే..: మెదడులో క్రమంగా పాతకణజా లాలు పోయికొత్త కణజాల సృష్టి నిరంతరంగా జరుగుతుంటుంది. ఈ ప్రక్రియలో పాత కణజాలాలు పూర్తిగా సమసిపోకుండా మిగిలిపోతే బ్రెయిన్ ట్యూమర్ (మెదడు కణితి) వచ్చే అవకాశముంది. బ్రెయిన్ ట్యూమర్ వల్ల ఏదైనా భాగం దెబ్బ ట్యూమర్స్ అక్కడ పనితీరు మందగిస్తుంది.ఇవీ లక్షణాలు..కాలు లేక చేయి కదలికలు లేక స్పర్శ త గ్గిపోవచ్చు. తలనొప్పితో పాటు ఇన్ఫ్ లెన్స్ ఉంటుంది.. తలనొప్పితో పాటు ఒకొక్కటి రెండుగా కనిపించవచ్చు. తలనొప్పితో పాటు వాంతులు ఉండవచ్చు. ఒక్కోసారి ఒక కంటి చూవు, వినికిడి తగ్గిపో వచ్చు.120 రకాల ట్యూమర్లు ఉన్నాయి.. బ్రెయిన్ ట్యూమర్లు దాదాపు 120 రకాలు ఉంటాయి. అన్ని రకాల ట్యూమర్లు రోగికి హానీ కల్గించేవే. అయితే వాటిని ముందుగా పసిగట్టి చికిత్స చేయించుకుంటే ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశముంది. ట్యూమర్లలో బినైన్ ట్యూమర్లు ప్రాణాంతకమైనది. పుర్రెలోపల బినైన్ ట్యూమర్ కూడా ప్రమాదకరమే. ఈ రెండు ట్యూమర్స్ చికిత్స చేయడం కష్టం. అయితే ట్యూమర్లను ముందుగా గుర్తిస్తే తొలగించడానికి బ్రెయిన్ ట్యూమర్ ఉన్న స్థానాన్ని సరిగ్గా కనుక్కొని వాటిని తొలగించడా నికి ఇప్పుడు వీలుంది. ట్యూమర్ గురించి అవగాహన కల్గించి, చికిత్స గురించి ముందుగా రోగికి తెలియజేయాలి.

## అవార్డు గ్రహీతలను సన్మానించిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ అగ్రికల్చర్ కాలనీకి చెందిన వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కరాటే మాస్టర్ డాక్టర్ డి. రాము మరియు బ్లాక్ బెల్ట్ ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు గ్రహీత డి. హన్స్విని శనివారం రాజ్ భవన్ లో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను గవర్నర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దృఢ సంకల్పంతో అరుదైన రికార్డ్ నెలకొల్పిన కరాటే మాస్టర్ డాక్టర్ రాము ను అతి చిన్న వయసులో మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డును దక్కించుకున్న ఆయన కుమార్తె హంస్విని ప్రత్యేకంగా అభినందించారు. ఇకముందు ఎన్నో రికార్డులను అధిగమిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పి. నరేష్ యాదవ్ , పి. జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యాపారవేత్త ప్రాణాలు కాపాడిన.. కిమ్స్ కొండాపూర్ వైద్యులు

### మలేరియా, డెంగ్యూ, సెప్సిస్ సమస్యలు, 23 రోజుల చికిత్స అనంతరం కోలుకున్న బాధితుడు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: 60 ఏళ్ల వయసున్న ఉదయ్..స్వస్థలం కాకినాడ. 20 ఏళ్లకు పైగా ఆఫ్రికా ఖండంలోని ఘానా దేశంలో వ్యాపారవేత్తగా స్థిరపడ్డారు.అక్కడ తీవ్రంగా ఫాల్సిపారం మలేరియాకు గురయ్యారు. ఆ తర్వాత సెప్సిస్ సమస్య వచ్చింది. దాంతో ఎక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్(ఏఆర్డీఎస్) రావడంతో..ఆయనకు ఊపిరి అందని పరిస్థితి ఏర్పడి కోలుకోకపోవడంతో, తప్పనిసరి పరిస్థితు లలో అక్కడి వైద్యులు కిమ్స్ కొండాపూర్ వైద్యుల ను సంప్రదించి వారి సూచనల మేరకు అక్కడే ముందుగా వెంటిలేటర్ మీద పెట్టారు. ప్రత్యేక విమానంలో కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ సంక్లిష్టమైన మిషన్ను డాక్టర్ డి. వి. రామ కృష్ణ, మెడికల్ ఆపరేషన్స్ బృందం అత్యుత్తమ సమన్వయంతో, ఆయనను పరీక్షించి వెంటనే చికిత్స ప్రారంభించి ప్రాణాలు కాపాడినట్లు ఇంటర్నల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రవిశేఖర్ రెడ్డి,క్రిటికల్ కేర్ కన్సల్టెంట్ డాక్టర్ పంకజ్ సంబంధించిన వివరాలు తెలిపారు. ఆఫ్రికా ఖండంలోని ఘానా దేశంలో తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయనను చార్టర్డ్ విమానంలో హైదరాబాద్ తీసుకొచ్చాం. ఇందుకు ఏకంగా 16 గంటల వరకు సమయం పట్టింది. రోగి 35వేల అడుగల ఎత్తున కూడా వెంటిలేటర్ మీదే ఉన్నారు. ఇక్కడకు వచ్చిన తర్వాత ఆస్పత్రికి చెందిన దాదాపు అన్ని వైద్య విభాగాల నిపుణులు కలిసి ఆయనకు చికిత్స ప్రారంభించి ఆయనను కంటికి రెప్పలా కాపాడుకున్నారు.ఇంటర్నల్ మెడిసిన్ నిపుణుల తో పాటు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ చికిత్సలు 24రోజుల పాటు అందించారని డాక్టర్ రవిశేఖర్ రెడ్డి వివరించారు. ఏమాత్రం ఊహించ లేని పరిస్థితుల్లో, సరిహద్దుల తో సంబంధం లేకుండా కూడా దాన్ని ఉపయోగించగలగాలి.ఈ మిషన్కు 48 గంటల ముందస్తు ప్రణాళిక, ఖచ్చితమైన క్లినికల్ సమన్వయం తీవ్ర ఒత్తిడిలో మా బృందం మొత్తం సంసిద్ధంగా ఉండి, ఉదయ్ ను ఎలాగైనా కాపాడాలన్న సంకల్పంతో చికిత్సలు చేసిందని రీజనల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్ విన్నమాల తెలిపారు. చికిత్సలో ఇంటర్నల్ మెడిసిన్ విభాగాధిపతిడాక్టర్ రవిశేఖర్ రెడ్డి, క్రిటికల్ కేర్ కన్సల్టెంట్ డాక్టర్ పంకజ్ తో పాటు,పల్మనాలజిస్ట్ డాక్టర్ జి.అవినాష్, కార్డియాలజిస్ట్ డాక్టర్ పి. శ్యాం సుందర్ రెడ్డి ,నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సి.శ్యామ్ సుందర్ రావు, సాంక్రమిక వ్యాధుల నిపుణుడు డాక్టర్ పాటిల్ ప్రతీక్ యశ్వంత్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్ పబ్బిశెట్టి తదితరులు ఉన్నారు.

## సహనానికి, భక్తి విశ్వాసాలకు ప్రతీక బక్రీద్

### వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబక్రీద్ పర్వదినం సందర్భంగా వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి జహంగీర్‌నగర్‌లో ముస్లిం సోదరులను కలుసుకొని వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్, ఫిత్రా వంటి విలువైన సేవా నియమాలను పాటిస్తూ ధానధర్మాలు చేస్తు పేదల ఆకలి తీర్చే పండుగ బక్రీద్ అని ఈ సందర్భంగా కార్పోరేటర్ పేర్కొన్నారు. సహనానికి, భక్తి విశ్వాసాలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## నూతన సి.ఐ మహేష్‌గౌడ్‌కు సామ మహేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం నూతన సి.ఐ గా బాధ్యతలు చేపట్టిన సి.ఐ మహేష్‌గౌడ్‌ను టి. పిసిసి రాష్ట్ర నాయకులు సామ మహేశ్వర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ కి పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చైతన్య, శ్రీకాంత్‌గౌడ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయనగర్ పార్క్‌ను పరిశీలించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ పార్క్‌ను శనివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులు వివరించారు. త్వరలోనే పార్కులో ఉన్న సమస్యలను పరిష్కరించి పార్కును అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హామీ ఇచ్చారు.

## నూతన దంపతులకు ఆశీర్వాదం



కాప్రా, మేజర్ న్యూస్:శనివారం వీఆర్ సీ కన్వెన్షన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గజ్జి రాంబాబు ఉపేంద్రమణి దంపతుల కుమారుడు సృజన్– దివ్య ల వివాహ వేడుకకు మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ హజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చక్రవర్తి, సాయి కుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తుల వారికి న్యాక్ సంస్థ చేయూత

● ఒక్కరోజు శిక్షణతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలు ● రాష్ట్ర ప్రభుత్వ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలి

● తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఎస్ చారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:అసంఘటిత రంగంలో ఉన్నటువంటి కార్మికులకు నిరంతరం వారి పక్షాన నిలబడుతూ కార్మికుల యొక్క అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం పోరాటం చేస్తుందనీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎస్ చారి తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సదుపాయాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు.అందులో భాగంగానే న్యాక్ సంస్థ ద్వారా వివిధ రకాలైన వృాఎత్తులకు సంబంధించి వన్ డే ట్రైనింగ్ సదుపాయాన్ని కల్పించి గుర్తింపుగా ధ్రువీకరణ పత్రాలు అంద చేయడం జరుగుతుందన్నారు. ఆయా రంగాల్లో పనిచేస్తున్న టువంటి వారికి మెలకువలు నేర్పించి వృాఎత్తి రంగాలలో తమ యొక్క ప్రావీణ్యాన్ని పెంచుకొని సమాజంలో గౌరవంగా జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం అందించే నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ధ్రువీకరణ పత్రాలు దోహదపడతాయన్నారు. అలాగే వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తూ కార్మికులను ఏకతాటిపై నడిపిస్తున్న న్యా క్ (ఎన్ ఎ సి ) సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో సరైన గుర్తింపు లేకుండా ఎలక్ట్రీషన్, ప్లంబర్స్, పేయింటర్స్ కార్పెంటర్స్, టైలరింగ్ మరియు మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. . వీరికి పని అనుభవం తప్ప ఎలాంటి గుర్తింపు సర్టిఫికెట్స్ లేవన్నారు . ఇప్పుడు మారుతున్న కాలంలో సర్టిఫికెట్ యొక్క అవసరం చాలా వున్నదనీ, కేవలం 1 రోజు ట్రైనింగ్ తో మీరు సర్టిఫికెట్ సంపాదించుకునే గొప్ప అవకాశం న్యాక్ సంస్థ మీకు కల్పిస్తుందన్నారు. ఆసక్తి ఉన్నవారు వెంటనే 9000555897 నంబర్ సంప్రదించి పూర్తి వివరాలు పొందాలని ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎస్ చారి సూచించారు.

## కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్‌గా ఈదులకంటి సత్యానారాయణ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ అభివృాఎద్ధికి కృాఎషి చేయనున్నట్లు మండలి నూతన చైర్మన్ గా ఎన్నికైన ఈదుల కంటి సత్యానారాయణ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, కార్యనిర్వహణ అధికారి లావణ్య ఆధ్వర్యంలో చైర్మన్ కార్యాలయంలో నిర్వహించిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఈదులకంటి సత్యానారాయణ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయ చైర్మన్ గా ఎన్నిక కావడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ,ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధు యాష్కి గౌడ్కు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ధర్మకర్తల సహకారంతో దేవాలయం అభివృాఎద్ధికి కృాఎషి అయినట్లు తెలిపారు. దేవాలయం అభివృాఎద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. దేవాలయం అభివృాఎద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలవనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు ఎనుముల రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి ,దిండు ప్రవీణ్ గౌడ్, దుర్గారెడ్డి, కే. కవిత,




సంతోష్ కుమార్ ,బండి గారి శ్రీనివాస్ గౌడ్ ,ఓరుగంటి నరేష్, విష్ణువర్ధన్ రెడ్డి, సింగంశెట్టి శ్రీనివాస్, పూల నాగరాజ్, తోకటి కిరణ్ ,సంతోష్ కుమార్ తదితరులు పాల్గొనగా పలువురు నూతన చైర్మన్ గా ఎన్నికైన సత్యానారాయణ రెడ్డిని శాలువలతో సత్కరించారు.

## ‘తల్లిదండ్రులను సంస్మరించుకోవడం గొప్ప!’ : డా.కేవీరమణాచారి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః కిన్నెర ఆర్ట్ థియేటర్స్, వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి డా.వాసా ప్రభావతి శాస్త్రి జయంతిని త్యాగరాయగానసభలో నిర్వహించారు.‘డా.వాసాప్రభావతి జీవన సాఫల్య ప్రతిభా పురస్కారాన్ని’– ఆచార్య అనుమాండ్లభూమయ్య(తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ)కి ప్రదానం చేసారు.‘డా.వాసాప్రభావతి గురుదేవోభవ గురుపురస్కారం’–ఆచార్యసూర్యాధనుంజయ్(వీరనారి చాకలి ఐలమ్మ మహిళావిశ్వవిద్యాలయం, వీసీ)కి ప్రదానం చేసారు.ఘనంగా సత్కరించారు. వాసాప్రభావతి రాసిన నాటకాలు,కథలు, కవిత్వం గొప్పవని,రాయడమేగాక రచయిత్రులకు ‘లేఖిని’–వేదికను ఇచ్చి సాహితీకార్యక్రమాల నిర్వహణచేసిన ప్రభావతి నాయకత్వం కీర్తింపదగినదని డా.కేవీరమణాచారి(తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు) .‘వాసా’ కూతురు మీనాక్షి తన మాతృమూర్తి వాసాప్రభావతి జయంతిని నిర్వహించడం గొప్పవిషయమని కీర్తించారు.డా.వోలేటి పార్వతీశం, శైలజామిత్ర,గుడిపాటి వెంకటేశ్వర్లు,.పొత్తూరి సుబ్బారావు అతిథులుగా పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ

### కుమార్ యాదవ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఆల్విన్ కాలనీ డివిజన్ తులసి నగర్ రేషన్ షాప్ ముందు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, డివిజన్ బిజెపి అద్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావు నరేందర్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాదాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాల నేపథ్యంలో దేశంలో ఉన్న పేదలందరికీ మూడు నెలల ఉచిత బియ్యాన్ని ఒకేసారి ముందస్తుగా అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం



ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న విషయాలు ప్రజలకు తెలవక రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందన్న భ్రమలో ఉంటున్నారని అందుకే ప్రతి రేషన్ షాప్ లో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, కుమార చారి, శ్రీనాథ్, కవిత, కమల్, శ్రీకాంత్, సుబ్బారావు, రాహుల్, రమేష్, సిరి తదితరులు పాల్గొన్నారు...


## డ్రైనేజీ,సిసి రోడ్ల సమస్యలు పరిష్కరిస్తా

### కార్పొరేటర్ స్వర్ణరాజ్



కాప్రా మేజర్ న్యూస్:కాప్రా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీలో డ్రైనేజీ, అంతర్గత సిసి రోడ్ల సమస్యలు పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తెలిపారు.శనివారం శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన కాలనిలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, అస్తవ్యస్తంగా ఉన్న సిసి రోడ్ల సమస్యలతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వీధి దీపాల నిర్వహణ అధ్వాన్నంగా మారిందని కార్పొరేటర్ స్వర్ణరాజ్ దృాఎష్టికి తీసుకెళ్లారు. జిహెచ్ఎంసి అధికారులతో సమీక్షించి ఈ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కాలనీలో డ్రైనేజీ లీకేజీ సమస్యలను జలమండలి అధికారులతో చర్చించి చర్యలు చేపడతామని తెలిపారు. రాబోయే వర్షాకాలం ని దృాఎష్టిలో ఉంచుకుని కాలనీలో ఎలాంటి సమస్య తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.

## మృతుడి కుటుంబానికి రూ 10 వేల ఆర్థిక సహాయం



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ డివిజన్ వినాయక నగర్ కి చెందిన వడ్డేపల్లి కృాఎష్ణ కుమారుడు వడ్డేపల్లి అఖిల్ ఇటీవల అనారోగ్య కారణంతో మరణించాడు.సమాచారం తెలుసుకున్నఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజుశనివారం మృాఎతుడి కుటుంబాన్ని పరామర్శించి,రూ 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన అఖిల్ మరణించడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుగురి శ్రీకాంత్,లింగంపల్లి ప్రభాకర్, కుందనపల్లి రాజు, పెద్దుల కృాఎష్ణ, మామిండ్ల రాజు, హరి, సుధాకర్, వడ్డేపల్లి నర్సింహా, గణేష్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగూడ లోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం మైనార్టీ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ వేడుకలకు ముఖ్య అతిథులుగా ముస్లిమ్ సోదరులతో కలిసి నమాజ్ ప్రార్థనల్లో ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద తదితరులు పాల్గొన్నారు

# ఓఈసిడి అంతర్జాతీయ సదస్సు నుంచి డైరెక్టర్ కేశవులను తొలగించాలి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : గత ప్రభుత్వ కాలం నుంచి తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ ఎండి గా 10 ఏళ్లు కొనసాగిన డాక్టర్ కేశవులు అక్రమాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజేష్ నాయక్ ధారావత్ డిమాండ్ చేశారు. ఈ నెల 9 నుంచి 13 వరకు జరిగే ఓఈసీడి అంతర్జాతీయ సదస్సు నుండి సైతం ఇతను తొలగించాలని ఆయన కోరారు.ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శనివారం మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ కేశవులు నిబంధనలకు విరుద్ధంగా జీవోలు తెచ్చుకొని డిప్యూటేషన్ పై పది సంవత్సరాలుగా ఓ ఈ సి డి( ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోపరేషన్ అండ్ డెవలప్మెంట్) డైరెక్టర్ గా, సీడ్ కంపెనీ ఎండిగా కొనసాగుతున్నాడని తెలిపారు. గత ప్రభుత్వంలోని మంత్రులు పోచారం శ్రీనివాస్, నిరంజన్ రెడ్డి లకు లక్షలలో డబ్బులు ముట్ట చెప్పి ఈ పదవుల్లో కొనసాగినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇతని లీలలు తెలిసిన ముఖ్యమంత్రి ,సీడ్ కంపెనీ ఎండి పదవిని తొలగించిన, ఓఈసిడి డైరెక్టర్ గా మాత్రం కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపారు. ఈ సంస్థ సదస్సులు పేరిట దాదాపు 20 దేశాలు తిరిగి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశాడని ఆవేదన చెందారు. కనుక ఇతని అవినీతిపై వ్యవసాయ యూనివర్సిటీ విసి, వ్యవసాయ మంత్రి , ప్రిన్సిపల్ సెక్రటరీ , సీడ్ కార్పొరేషన్ చైర్మన్ లను కలిసి నట్లు తెలిపారు. ఈ శాఖ ఆఫీసు నుండి తన ఇంటి ఉద్యోగులకు జీతాలు సైతం చెల్లిస్తున్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరపాలని కోరారు. కావేరి, మైక్రో, నూజివీడు వంటి విత్తన కంపెనీలతో మిలాకత్ అయ్యి కోట్ల రూపాయల దండుకుంటున్నాడని చెప్పారు. తనను వెంటనే డైరెక్టర్ పోస్ట్ నుంచి తొలగించి మాతృసంస్థకు వెంటనే పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# ఘనంగా ఎస్వీరామారావు జన్మదిన వేడుకలు

ముషీరాబాద్,మేజర్న్యూస్ :'అక్షర తపస్వి' ఆచార్య ఎస్వీరామారావు 85 వ జన్మదినోత్సవాన్ని తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించారు.ఎస్వీ రచించిన శతజయంతి సాహితీమూర్తులు(పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.),విమర్శనారామం సమగ్ర సాహిత్య సమాలోచన(డా .ఆర్.అనంతపద్మనాభరావు-పుస్తకాన్ని ఆవిష్కరించారు.).గోలకొండ సాహితీవైభవం-సాహితీరూ పకాన్నిప్రదర్శించారు. తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు,సురేశ్ చంద్ర శర్మ, ఆచార్య టి.గౌరీశంకర్ ,ఆచార్య సాగి కమలాకరశర్మ అతిథులుగా హాజరయ్యారు.డా. .29సాహితీసంస్థల అధినేతలను ఈ సందర్భంగా సత్కరించారు. భీమన్నసాహితీనిధి హైమవతి భీమన్న ,డా.లలిత వాణి సాహితీజిగీష,రఘుశ్రీ మానస ఆర్ట్స్,నరసింహాచార్య సాధన సాహితీస్రవంతి..తదితరులను సత్కరించారు. సాధన నరసింహాచార్య, ఆచార్య సాగికమలకారశర్మ, ,ఆచార్యఫణీంద్ర,మరుమాముల దత్తాత్రేయశర్మ, డా.పి.లలితవాణి- కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.



# బాక్స్ డ్రైన్‌తో వరద నీటి సమస్యకు పరిష్కారం : కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: బాక్స్ డ్రైన్ తో వరద నీటి సమస్యకి శాశ్వత పరిష్కారం లభిస్తుందని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు.శనివారం ఆమె, చర్లపల్లి డివిజన్ లోని డీ మార్ట్ నుండి శివసాయి నగర్ వరకు నూతనంగా చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాలు దృష్టిలో ఉంచుకుని బాక్స్ డ్రైన్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వరూప, కాంగ్రెస్ నాయకులు ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కోయంబత్తూరులో మెగా టౌన్‌షిప్ ప్రాజెక్టును ప్రకటించిన జి స్క్వేర్ గ్రూప్

## -714 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాజెక్టులో 3000 కంటే ఎక్కువ ప్లాట్లు

హైదరాబాద్, మేజర్ న్యూస్: దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన జి స్క్వేర్ గ్రూప్, ప్లాట్లు , మిశ్రమ వినియోగ అభివృద్ధిని కలిపే విశాలమైన టౌన్షిప్ ప్రాజెక్ట్ అయిన జి స్క్వేర్ సెవెన్ హిల్స్ను ప్రకటించింది. రాకిండో నుండి 714 ఎకరాల ప్రాజెక్ట్ను సొంతం చేసుకోవడమనేది కోయంబత్తూరును ప్రధాన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా మార్చే భారీ పెట్టుబడుల శ్రేణిలో తాజాది. కోవై హిల్స్ ప్రాజెక్ట్, ఇప్పుడు జి స్క్వేర్ సెవెన్ హిల్స్ గా పేరు మార్చబడింది. ఇది 714 ఎకరాల విస్తీర్ణంలో ఉంది, దీని మొదటి దశలో 406 ఎకరాలు అభివృద్ధి చేస్తారు. ఈ ప్రాజెక్ట్ గురించి జి స్క్వేర్ గ్రూప్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బాల రామజేయం మాట్లాడుతూ, కోయంబత్తూరులో మా మెగా సెవెన్ హిల్స్ ప్రాజెక్ట్ను ప్రకటించడం పట్ల మేము సంతోషంగా ఉన్నాము. అపారమైన సంభావ్యత , ప్లాట్లకు బలమైన డిమాండ్ ఉన్న నగరంలో వృద్ధి మరియు అభివృద్ధిని సాధ్యం చేయాలనే మా నిబద్ధతను ఇది ప్రదర్శిస్తుంది. రియల్ ఎస్టేట్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థగా , కీలకమైన ప్రదేశాలలో ప్రీమియం, నిర్మించడానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లను అందించడమే మా లక్ష్యం. ఈ 714 ఎకరాల టౌన్షిప్లో వాణిజ్య మరియు నివాస ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో పెద్ద భాగస్వామ్యాల కోసం కూడా జి స్క్వేర్ అవకాశాలను తెరిచి ఉంచింది అని అన్నారు, ఈ అభివృద్ధి ఆధ్యాత్మిక పర్యాటకులను మరియు




వెల్నెస్ కోరుకునేవారిని ఆకర్షించడానికి అనువైన స్థానంలో ఉంది, ఇది ఒక ప్రసిద్ధ వెల్నెస్ గమ్యస్థానం, ఇషా యోగా సెంటర్, ఆధ్యాత్మక కేంద్రాలైన గురువాయూర్ మరియు కేరళకు ప్రవేశ ద్వారంలా వెలుగొందుతున్న శబరిమల వంటి ప్రదేశాలకు వచ్చే వారికి అనుకూలంగా ఉంటుంది, ఈ ప్రాజెక్ట్ భారతదేశం యొక్క జనాభా మార్పు సమస్యను కూడా పరిష్కరిస్తుంది, ఐక్యరాజ్యసమితి జనాభా నిధి, వృద్ధుల జనాభా పెరుగుదలను 2022లో 149 మిలియన్ల నుండి 2050 నాటికి 347 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేసింది, ఇది సమ్మిళిత , బాగా అనుసంధానిం చబడిన సీనియర్ లివింగ్ గమ్యస్థానాలకు పెరుగుతున్న డిమాండ్ను వెల్లడిస్తుంది.

# ఎస్.ఇందిరకు అనువర్తిత గణితంలో పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్. ఇందిర డాక్టరేట్ కు అర్హత సాధించారు. లంబ కోన్ పై ఎంహెచ్డీ నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యలపై డబుల్ డిఫ్యూజన్ ప్రభావాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన గణిత నమూనా, నానోఫ్లూయిడ్ డైనమిక్స్ రంగానికి గణనీయమైన కృషిని సూచిస్తోంది.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ఇందిర పాక్షిక అవకలన సమీకరణాలను డైమెన్షనల్ కాని సాధారణ అవకలన సమీకరణాలుగా రూపొందించడం, మార్చడం ద్వారా బలమైన గణన చట్రాలను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. షూటింగ్ టెక్నిక్ తో కలిపి నాల్గవ-ఆర్డర్ రంజ్-కుట్టా పద్ధతిని ఉపయోగించి వీటిని పరిష్కరించారన్నారు.ఆమె నిశితమైన విశ్లేషణ వేగం, ఉష్ణోగ్రత, ఏకాగ్రత ప్రొఫైల్ లను అన్వేషించిందని, మ్యాట్ ల్యాబ్, మేథమెటికా ఉపయోగించి నిర్వహించిన సంఖ్యా అనుకరణల ద్వారా కొత్త అంతర్దృష్టులను అందిస్తోందని తెలియజేశారు.
డాక్టర్ ఇందిర సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ ఇందిర సాధించిన విజయం, అత్యాధునిక పరిశోధనలను పెంపొందించడానికి, విభాగాలలో నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి గీతం దృఢమైన నిబద్ధతను చాటిచెబుతోందన్నారు.

# టీపీసీసీ చీఫ్‌ను కలిసిన మందుముల పరమేశ్వర్‌రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్కుమార్గౌడ్ను శనివారం ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ మందుముల పరమేశ్వర్రెడ్డి కలిశారు. ఆయనతో పాటు మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జీ వజ్రేష్ యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి, భూపతి రెడ్డిలు పీసీసీ చీఫ్ మహేష్కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఉప్పల్ నియోజక వర్గం అభివృద్ధికి నిధుల విడుదల, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు అనంతరం వీరందరూ కలిసి అక్కడే అల్పాహారం చేశారు

# హైదరాబాద్‌లో పిఎస్కో తొలి స్టోర్ ప్రారంభం: ప్రీమియం కిడ్స్ ఎథ్నిక్ వేర్‌కు కొత్త చిరునామా



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : భారతదేశంలో ప్రీమియం కిడ్స్ ఎథ్నిక్ వేర్ రంగంలో ప్రముఖంగా ఎదుగుతున్న పీ ఎస్కో బ్రాండ్, తన తొలి తెలంగాణ స్టోర్ను జివికె మాల్, బంజారా హిల్స్లో ప్రారంభించింది.పూజా బిహాని కనోరియా మరియు సలౌని గుప్తా బిహాని అనే యువ మహిళలు ప్రారంభించిన ఈ బ్రాండ్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. బాలీవుడ్ తారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ హస్తులు వరకు ఈ బ్రాండ్కు అభిమానులుగా మారారు.ఈ స్టోర్ను రాపిడ్ కార్ప్ ద్వారా ఫ్రాంచైజీగా తెరిచారు. హైదరాబాద్లో శ్రీమతి లతా అగర్వాల్ మరియు వారి కుమార్తె అక్షిత నహార్ సంయుక్తంగా దీనిని నడుపుతున్నారు. ప్రారంభోత్సవానికి గ్రాన్యూల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రియాంక చిగురుపాటి ముఖ్య అతిథిగా ఉన్నారు.ఆధునిక పిల్లల దుస్తుల్లో సంప్రదాయం, తను సమపాళ్లలో మేళవించడమే మా ప్రత్యేకత, అని బ్రాండ్ స్థాపకులు అన్నారు. భారత మెట్రో నగరాలు, మధ్యప్రాచ్యంలో విస్తరణ

# ఆలయాల అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తా

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆలయాల అభివృాఎద్ధికి ఎల్లవేళలా తనవంతు సహాకారం ఉంటుందని మల్కాజిగిరి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనీలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వల్లభ గణపతి దేవాలయం 30 వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజకు హాజరై, విఘ్నేశ్వరుడు ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, ఆలయ కమిటీ చైర్మన్, మురళీధర్ రావు, సభ్యులు ఎమ్మెస్సార్ ప్రసాద్, బాల్ రెడ్డి విశ్వనాథం, భిక్షపతి రాజేశంగౌడ్, దయాకర్, యాదవరెడ్డి, బ్రహ్మచారి, రఘునందన్ రావు, బిఆ ర్ఎస్ నాయకులు చిన్న యాదవ్, నవీన్ యాదవ్, ఉపేందర్, మేరు శ్రీధర్, యాదగిరి, శ్రీధర్, లక్ష్మణ్, భక్తులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పూజా సారీస్ కొచర్ షోరూమ్ ప్రారంభం






హైదరాబాద్, మేజర్‌న్యూస్: సెలెబ్రెటీ స్టైలిస్ట్, ఫ్యాషన్ డిజైనర్, పూజా సారీస్ మేనేజింగ్ డైరెక్టర్ రామ్ అగర్వాల్ తాజాగా పూజా సారీస్ కొచర్ ప్రీమియం స్టోర్‌ను బంజారాహిల్స్ రోడ్ నెం10 ఏర్పాటు చేశారు. ఈ షోరూంను హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా, పూజా శారీస్ వ్యవస్థాపకురాలు అర్చనా అగర్వాల్‌తో కలిసి ప్రారంభించారు. ఫ్యాషన్ డిజైనర్ రామ్ అగర్వాల్ మాట్లాడుతూ బాలీవుడ్, టాలీవుడ్‌కు చెందిన పలువురు సెలెబ్రిటీలకు స్టైలింగ్ చేశాం. తమ కలెక్షన్స్ జాతీయ, అంతర్జాతీయ ఫ్యాషన్ షో వేదికల్లో ప్రదర్శించామన్నారు. సారీస్, సూట్స్, ఇండో-వెస్ట్రన్, లెహంగాలు వంటి విభిన్న కేటగిరీల్లో లగ్జరీ, ప్రెట్ సెగ్మెంట్లలో మనోహరమైన డిజైనర్ ఔట్‌ఫిట్స్‌ను అందించడం తమ ప్రత్యేకత అని వివరించారు. వ్యవస్థాపకురాలు అర్చనా అగర్వాల్ మాట్లాడుతూ భారతదేశం నలుమూలల నుంచి ప్రత్యేకమైన కలెక్షన్స్‌కు వేదికగా ఈ పూజా శారీస్ కోచర్‌ను ఏర్పాటు చేశామన్నారు. రాజ్‌కోట్ నుండి పటన్ పట్టోలా, రాంచీ నుండి పెట్టీపాయింట్, రాజస్థాన్ , గుజరాత్ నుండి లెహెరియా, బంధనీ, జరీ కోటా, లక్నో నుండి లక్నోవీ ఎంబ్రాయిడరీ, కోల్కతా నుండి హ్యాండ్‌వర్క్ దుస్తులు, ఢిల్లీ, ముంబయి నుండి డిజైనర్ వేర్లు అందుబాటులో ఉంటయాని అని తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ అభియాన్ కార్యక్రమంలో బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు శనివారం రోజున పర్యావరణ పరిరక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు ఆదర్శ్ ముదిరాజ్ మరియు డివిజన్ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం కన్వీనర్ నాగమల్లేశ్వరి (అనూష) మరియు భానుమతి ఆధ్వర్యంలో (ఎం.సి.ఎచ్) గ్రౌండ్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పర్యావరణ పరిరక్షణ జిల్లా కన్వీనర్ ప్రభు గుప్తా అసెంబ్లీ కన్వీనర్ పొచయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ హరి అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రేడ్డి, శారద, సేతి, మహేష్, అంజన్న, బాబు, రవి, సింహచలం, నీలం శ్రీను, యుద్ధ వీరు, విజయ్, అనంతలక్ష్మి, రాజేష్, ముదిరాజు, హనుమంతు, మంజుల, సరోజ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ రంగారెడ్డి జిల్లా మహిళా విభాగ ఆధ్వర్యంలో అన్నప్రసాదన వితరణ




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఐ వి ఎఫ్ రంగారెడ్డి జిల్లా మహిళా విభాగ ఆధ్వర్యంలో మణికొండ మర్రిచెట్టు దగ్గర జిల్లా అధ్యక్షురాలు బండ సంయుక్త గారి సమక్షంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నప్రసాదాలు ఇతర కార్యక్రమం ఎంతో గొప్పది అని అన్నారు. కార్యక్రమంలో హైవే ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, మహిళా విభాగ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కృాఎష్ణ అనుష, కోశాధికారి శ్వేత, అడిషనల్ జనరల్ సెక్రెటరీ లావణ్య, మాధురి, చవత, స్వప్న, కటకం శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజుల, అర్చన, జూబ్లీహిల్స్ ఐవీఎఫ్ మహిళా విభాగ అధ్యక్షురాలు స్వాతి, చింతల రజనీకాంత్ గుప్తా, లోకేష్, శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చందాబాగ్ ఈద్గాలో ప్రశాంతంగా ప్రార్థనలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బక్రీద్ సంద ర్భంగా శనివారం మౌలాలి చందా బాగ్ లోని 'ఘాలిబ్ జంగ్ ఈద్గా'లో స్థానిక ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్య క్రమంలో మౌలానా మాజిద్ రషీది, ఈద్గా అధ్యక్షుడు యసీన్ భాయ్, మైనారిటీ నాయ కుడు మహ్మద్ షకీల్, నజీర్, సల్మాన్, ఏజాజ్, సిద్దిక్ రిజ్వాన్, సిరాజ్, ఖాదీర్, హఫీజ్, సొఫి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐజీ హాస్పటల్‌లో భారీ అగ్నిప్రమాదం

### అంబులెన్స్‌లో చెలరేగిన మంటలు

### మంటలను అదుపు ఫైర్ సిబ్బంది






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్లో.. శనివారం ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో జనాలు భయంతో పరుగులు తీశారు. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది.. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని.. మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కాగా ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072